మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 31 ఆగస్టు 2024 పేజీలు 8

# జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద

**- నారాయణపూర్ ప్రాజెక్టు 30 క్రస్ట్ గేట్లు తెరిచి 1,78,500 క్యూసెక్కుల నీటి విడుదల**

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు రోజురోజుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు ఎగువన నిన్న నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 30 క్రస్ట్ గేట్లు తెరిచి దిగువకు నీటిని వదిలారు అలాగే ఇక్కడ కురుస్తున్న వర్షాలకు నీటి శాతం మరింత పెరిగి జూరాలకు 3,21,000 క్యూసెక్కుల నీరు వస్తుందని శుక్రవారం సాయంత్రం జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 45 గేట్లు తెరిచి 3,09,915 క్యూసెక్కుల నీటిని దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 19,288 క్యూసెక్కుల నీటిని ,కోయిల్ సాగర్ కి 315 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 89 కుడి కాలువ ద్వారా 620 క్యూసెక్కుల, ఎడమ కాలువ ద్వారా 820 , ఆర్డీఎస్ లింక్ కెనాల్ కు 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 8,300 టీఎంసీల నీటి నిల్వ ఉంది మొత్తం దిగువకు 3,31,047 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# జడ్చర్ల ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**
**- ఆసుపత్రిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశం**



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రులను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం ఆమె జడ్చర్ల ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆమె ఓపి విభాగాన్ని సందర్శించి శుక్రవారం ఎంతమంది చికిత్స కోసం వచ్చారని ఆసుపత్రి సూపరింటిండెంట్ చంద్రకళను అడిగి తెలుసుకున్నారు. కాగా శుక్రవారం 510 మంది అవుట్ పేషెంట్లు ఆసుపత్రికి వచ్చారని సూపరింటిండెంట్ తెలుపగా, కొంతమంది రోగులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడి నుండి వచ్చారని?ఏమయ్యిందని? అడిగి తెలుసుకున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారితో మాట్లాడుతూ ఎప్పటినుండి జ్వరం వస్తున్నదని? ఇప్పుడు ఎలా ఉందని? అడిగారు. ఏ గ్రామాలు నుండి, ప్రాంతాల నుండి జ్వరాల కేసులు ఎక్కువగా వస్తున్నాయని, ఏలాంటి వయస్సు వారికి జ్వారాలు వస్తున్నాయని ? డాక్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఓపితోపాటు ,మహిళ ,పురుషుల వార్డులు,క్యాజువాలిటీ,చిన్నపిల్లలవిభాగం, డయాలసిస్ విభాగాలను పరిశీలించి ఆయా వార్డులలో రోగులతో మాట్లాడారు. డయాలసిస్ విభాగంలో బోర్ నీళ్లు సరిగా రావడం లేదని ,మిషన్ భగీరథ నీరు కావాలని కోరగా, తక్షణమే మిషన్ భగీరథ తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఆస్పత్రితో లోని వార్డులతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని,శానిటరీ సూపర్వైజర్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంతమంది పారిశుధ్య కార్మికులు ఉన్నారని ?ఎన్ని షిప్టులు పనిచేస్తున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆర్ ఎం ఓ హరినాథ్, డాక్టర్ ఆసదుల్లా తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా విద్యార్థినిలకు
# మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

**- ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**
**- అమ్మ ఆదర్శ పాఠశాలల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**- పెద్దమందడి కేజీబీవీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని కస్తూర్బా విద్యార్థినిలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించి నాణ్యమైన విద్యను బోధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ తెలిపారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విద్యార్థినిల కోసం వండిన భోజనాన్ని, కూరగాయలను, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కస్తూర్బా పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పారిశుద్ధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే సిబ్బందిపై చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని ఆయా పాఠశాలల్లో ప్రభుత్వం ఇచ్చిన నిధులను సక్రమంగా వినియోగించి మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా జరుగుతున్న మౌలిక సదుపాయాలు, నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలతో మాట్లాడి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందా చదువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో శుభలక్ష్మి, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి

**- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలవుతున్నా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరెంట్ బిల్లు 90% మేరా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే పథకాల గురించి మా ఇల్లాలను అడిగి తెలుసుకోవడం జరిగింది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు 10 లక్షల ప్రమాద బీమా 500 కు గ్యాస్ సిలిండర్ రుణమాఫీ జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నదని అయినా కూడా ప్రతిపక్ష నాయకులు తమ ఇష్టానుసారంగా విమర్శలు గుప్పిస్తున్నారని వారన్నారు ఇది సరికాదని ప్రజలలోకి వెళ్లి విషయం తెలుసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ మండల వ్యవసాయ అధికారి నర్సింహ తాసిల్దార్ పాండు నాయక్ ఎంపీడీవో శ్రీనివాసులు విద్యుత్ శాఖ ఏఈ ఏఈవోలు రమేష్ రెడ్డి రామ్ రెడ్డి పల్లి పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు మామిడాల మనోహర్ రెడ్డి మాజీ సీఎంపీపీ బండ పర్వతాలు కర్నాటి యాదవ రెడ్డి కదుకుంట్ల శ్రీధర్ రెడ్డి చింత కృష్ణయ్య ఆవుల బాలస్వామి మాన్నెట్టి మహేష్ గ్రామ యువకులుతదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**- పోలీసులు విధులతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**
**- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పోలీసులు విధులతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కుటుంబాల ఆరోగ్య సేవలకు యూనిట్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ లు ప్రారంభించారు. డాక్టర్ మానస ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, బీపీని చెక్ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్ శాఖలో పని చేస్తున్న సివిల్, ఏఆర్ విభాగంలో పని చేస్తున్న హెూం గార్డులు, ఆఫీసర్లు, కానిస్టేబుళ్లు, ఎస్ఐ, సీఐ, ఆపై అన్ని రకాల హెూదాల్లోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వీలుందని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 1000 మంది పోలీస్ కుటుంబాలతోపాటు ఆరోగ్య సేవలు వినియోగించుకునే అవకాశాలను ఏర్పాటు చేసిన ఎస్పీని కలెక్టర్ అభినందించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం పోలీసులు నిరంతరం తమ ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా శారీరకంగా, మానసికంగా ఎంతో ఒత్తిడిలో పని చేయాల్సి వస్తోందన్నారు. ఆరోగ్యం కూడా కాపాడుకుంటేనే వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు. జిల్లా పోలీసులకు ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. పోలీసులు తమ విధులతోపాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి పోలీస్ ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందంటుందని, అందుకు అనుగుణంగానే పోలీసుల కు ఆరోగ్య సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని స్వరాజ్యలక్ష్మి, అడిషనల్ ఎస్పి ఏఆర్ ఏఆర్ భరత్, డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీనివాసులు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నరసింహులు, సీఐ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.





సూర్య
www.suryaa.com
శనివారం
31 ఆగస్టు 2024

## బిజీవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యునికి ఘన సన్మానం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉడుమాల్ గిద్ద గ్రామానికి చెందిన కే.చంద్రశేఖర్ రెడ్డిని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు గా ఎంపికైనందున గ్రామ పెద్దలు బాల్ చందర్ రెడ్డి బీజేవైఎం, ఏబివిపి కార్యకర్తలు గోవర్ధన్ రెడ్డి వెంకటేష్, నారాయణ, భాస్కర్ రెడ్డి, మురళి, ప్రభాకర్ మొదలగు వారు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు మన మండలనికి బీజేవైఎం కేంద్ర కమిటీ లో మొదటి సారి అవకాశం రావడం చాలా సంతోషం అని, యువత ను సరియైన దారిలో, నడిపించే కృషి చేయాలి గ్రామస్తులు కోరడం జరిగింది.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - స్పెషల్ అధికారి రామ్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ముమ్మరంగా మండల స్పెషల్ అధికారి రామ్ రెడ్డి అధికారుల వైద్య బృందంతో కలిసి గ్రామంలోని పూరవిదల కుండా తిరుగుతూ నేడు శుక్రవారం డ్రైడే కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని పర్యవేక్షణ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలోని ఇండ్ల చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రస్తుతం. మలేరియా డెంగు ఇతర వ్యాధుల వంటి ప్రభావితం ఎక్కువగా ఉందని కావున జాగ్రత్తగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని వారు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ను పరిశీలించారు. వారి వెంట మండల ఎంపీడీవో. శ్రీనివాసులు డాక్టర్ శరత్చంద్ర పంచాయతీ సెక్రటరీ సీతా నాయక్ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

### - ప్రత్యేక అధికారి భాస్కర్



**దేవరకద్ర, మేజర్న్యూస్:** ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని మండల ప్రత్యేక అధికారి భాస్కర్ గ్రామపంచాయతీ అధికారి బుచ్చన్న కౌకుంట్ల మండల కేంద్రంలో శుక్రవారం ప్రతి షాప్ షాపుకు తిరిగి దుకాణా యాజమాన్లతో మాట్లాడి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మూలంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందన్నారు. పరిసరాల పరిశు భ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. స్వచ్ఛతకు అందరూ సహకరించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది, పిచ్చి మొక్కలు, ముళ్ళకంపలను, చెత్తను తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే



**ఐజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో కర్నూల్ రోడ్డు హెచ్. పి పెట్రోల్ నందు మాజీ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మెతుకు రాములు(71 వయసు) గురువారం మధ్యాహ్న సమయంలో అనారోగ్యంతో మరణించారు,ఇట్టి విషయం తెలుసుకున్న అల్లంపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు విజయుడు వారి ఇంటికి వెళ్లి రాములు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు,బిఆర్ఎస్ పార్టీ ఐజ మండల ఇన్చార్జి వావి లాల రంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్లాస్ పుర నరసింహారెడ్డి, ఉండేకారి మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కురవపల్లయ్య, ఎండీ ఖాజా, శ్రీనివాసులు,బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మాల వీరేష్, తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యరక్షణ లక్ష్యంగా కృషిచేసిన పేదల పెన్నిధి నిరంజన్ రెడ్డి

### - ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గి దాతల ఫోటోలు పేర్లు తొలగించిన అధికారులు
### - తొలగించిన దాతల ఫోటోలు పేర్లు వెంటనే పెట్టాలని బి.ఆర్.ఎస్ డిమాండ్
### - జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్







**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా కృషి చేసిన పేదల పెన్నిధి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అని, ప్రభుత్వ పెద్దల ఒత్తిడికి తలొగ్గి దాతల ఫోటోలు పేర్లు తొలగించిన అధికారులు తొలగించిన దాతల ఫోటోలు పేర్లు వెంటనే పెట్టాలని జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆరోగ్యం కోసం వ్యయప్రయాసలు పడుతున్న పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని కార్పొరేట్ ఆసుపత్రులను తలపించే విధంగా జిల్లా ఆసుపత్రిని, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని,మెడికల్ కళాశాల మొత్తం కలపి అన్ని సౌకర్యాలతో 300 బేడ్స్ కు అప్ గ్రేడ్ చేసి ప్రస్తుతం 450 బెడ్స్ కు పెంచిన ఘనత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి దక్కుతుందని ఆయన తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా సాంకేతిక ప్రమాణాలతో స్కానింగ్ సెంటర్స్,డయాలిసిస్ సెంటర్,సంతృప్తికరంగా సిబ్బందిని నిరంజన్ రెడ్డి మంత్రిగా సాధించారు. ఆయన కృషి వల్ల రోగులను ఇతర ప్రాంతాలకు తరలించకుండా వైద్యం అందించడంతో ఎంతో మంది పేద ప్రజలు స్వాంతన పొందారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ , డాక్టర్స్,టెక్నికల్ సిబ్బంది, ఇతర సిబ్బంది గత ప్రభుత్వ అంచనాలకు తగ్గట్టు వైద్య సేవలు మాజీ మంత్రి సహకారంతో అందించారని తెలిపారు. ముఖ్యంగా కొవిడ్ సమయములో ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు రక్షించడం జరిగిందని దానితో పాటు జిల్లా కె.సి.ఆర్ కిట్లు అందిస్తూ గర్భిణీ స్త్రీలకు సుఖప్రసవాలు చేశారని అన్నారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం నిరంజన్ రెడ్డి తన తల్లి పేరిట సొంత ఖర్చులతో , దాతలను ఒప్పించి మొత్తం 7 అబులెన్స్ లను అత్యవస పరిస్థితుల కోసం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ ఎడింటిలో రెండు వాహనాలు జిల్లా ఆసుపత్రి పరిధిలో , రెండు వాహనాలు డీఎం అండ్ హెచ్వో పరిధిలో ఇతరత్రా మండలాలలో అవసరాన్ని బట్టి పనిచేస్తున్నాయన్నారు. గత సంప్రదాయాల ప్రకారం రాజకీయాలకు అతీతంగా దాతల పేర్లు ఫోటోలు పెట్టే సంప్రదాయాన్ని అధికారులు మరచి ఎన్నికల కోడ్ పేరిట దాతల ఫోటోలు,పేర్లు తొలగించిన అధికారులు ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా పెట్టకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే జిల్లా వైద్య అధికారులు స్పందించి దాతల ఫోటోలు పేర్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# వారంలో ఒకరోజు డ్రైడేను కచ్చితంగా పాటించేలా చూడాలి

### - జిల్లా వైద్య, అరోగ్య శాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వారంలో ఒకరోజు డ్రైడే ను కచ్చితంగా పాటించేలా చూడాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటి పరిదిలోని అంబేద్కర్ కాలనీలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె వైద్య సిబ్బంది తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ లేకుండా చూడాలని కాలనిలోని ఇంటిఇంటికి వెళ్లి నీటి నిల్వ లేకుండా చూసుకునేల, దోమలు పుట్టకుండా కుట్టకుండా అవగాహన కల్పించాలని సూచించారు. అంబేద్కర్ కాలనీలో నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ దోమకాటు వల్ల డెంగీ, మలేరియా లాంటి సీజనల్ వ్యాధులు వస్తాయని, ఇంట్లో వాడని పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పూలకుండీలు, ఫ్రిజ్‌లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చని చెప్పారు. ప్రతిఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. మలేరియా,డెంగీ లాంటి సీజినల్ వ్యాదుల నివారణకు దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులోనే ఉంటున్నారని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ఎవరు అధైర్య పడోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎమ్ ఎచ్ ఓ డా. వెంకట్ దాస్, జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్, డా. ప్రదీప్, ఎన్.ఎచ్.ఎమ్. డీపీఓ రెనయ్య, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్. శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పామిరెడ్డిపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదం దురదృష్టకరం

### - చేతికి వచ్చిన బిడ్డలను కోల్పోవడం బాధకరం
### - మృతి చెందిన యువకుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం
### - మృతుల కుటుంబాలను పరామర్శించి తక్షణ సాయంగా రూ.50వేలు అందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 28న జరిగిన రోడ్డు ప్రమాదం దురదృష్టకరమని , పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీపురం చందు, కావలి అశోక్ లు మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పామిరెడ్డిపల్లి గ్రామంలోని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి , మృతి చెందిన అశోక్, చందు ల ఆత్మ శాంతికై శ్రద్ధాంజలి ఘటించారు. మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డిని చూసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని పిల్లల చదువులకు ప్రభుత్వ పరంగా సాయం అందించి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒక్కో కుటుంబానికి తక్షణ సాయంగా రూ.25వేల చొప్పున రెండు కుటుంబాలకు కలిపి రూ.50వేల ఆర్థిక సాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, మాజీ సర్పంచ్ లు తిక్కన్న, సిద్దన్న, మాజీ ఎంపీటీసీ ఇందిరా లక్ష్మారెడ్డి, భాస్కర్ రెడ్డి , టీఎంఆర్ యువసేన నాయకులు చందు, వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** యువత మత్తుపదార్థాల బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నివారణ జిల్లా స్థాయి కమిటీలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కళాశాలలు,ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపకులతో కూడిన ఈ కమిటీలు ప్రతినెల సమీక్షించాలని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా గంజాయి వంటి వాటి సాగు, అమ్మకం, కొనుగోలపై పోలీసు యంత్రంగం పటిష్ట నిఘా ఉంచాలని అన్నారు. కళాజాత బృందాల ద్వారా జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో విస్తృత ప్రచారం కల్పించాలని ,ఇందుకుగాను నెల వారిగా షెడ్యూల్ ను రూపొందించి ముందే సమర్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు . మత్తు కలిగించే మందుల వల్ల యువత వాటి ప్రభావానికి గురికాకుండా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల షాపులలో ఇలాంటి మందులు అమ్మకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ నుఆదేశించారు. అదేవిధంగా గ్రామాలలో మత్తు పదార్థాల వంటివి సరఫరా కాకుండా నిఘాను ఏర్పాటు చేయడమే కాకుండా తనిఖీలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పద్మ ,డిఎస్పి జివి రమణారెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల మినీ గురుకులానికి వాషింగ్ మిషన్ వితరణ



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని గిరిజన బాలికల మినీ గురుకులానికి 1988- 89 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థులు వాషింగ్ మిషన్ను వితరణ చేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 1988- 89 పూర్వ విద్యార్థులు మహేష్ , హన్మంత్, వెంకటస్వామి, సుజాత లు కొనుగోలు చేసి పంపిన వాషింగ్ మిషన్ను అదే బ్యాచ్ కు చెందిన సుధాకర్, అశోక్, ఆంజనేయులు, ఖాజా అందజేశారు. ఈ సందర్భంగా 1988- 89 పూర్వ విద్యార్థి ప్రస్తుత మినీ గురుకులానికి ప్రధానోపాధ్యాయులైన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ విద్యాభివృద్ధికి చేయూతనందించడానికి దాతలు ముందుకు రావడం ఆదర్శనీయమని అన్నారు. పుట్టిన గడ్డపై మమకారంతో పేద విద్యార్థులు చదువులో రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులు ఉన్నతికి తోడ్పాటు అందిస్తూ పలు సేవా కార్యక్రమాలను పూర్వ విద్యార్థులు చేపట్టడం పూర్తిదాయకమన్నారు. మగ్దూంపూర్ మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నో అవకాశాలు వస్తున్నాయని విద్యార్థినిలు వాటిని సద్వినియోగం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల పరిసరాలలో చీకటిని తొలగించేందుకు నాలుగు ఫ్రెడ్ లైట్లను మిత్రులతో కలిసి అందజేస్తానని హామీ ఇచ్చారు.

# స్పోర్ట్స్ సైన్స్ మెటీరియల్ అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డి ఒక లక్ష 50 వేల రూపాయలతో స్పోర్ట్స్, సైన్స్ విభాగాలకు సంబంధించిన మెటీరియల్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మెందర్ రావు కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మరింత మెరుగైన విద్య అందించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు, విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, హరిత, బాలరాజు, ప్రదీప్, బాలరాజు, జీ.శ్రీనివాసులు, నాయకులు బాల సాయిలు, కొండ్ల జంగయ్య, ప్రశాంత్, జహంగీర్, తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూసుఫ్, మహేష్ తదితరులు ఉన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండగల చేద్దాం



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక పండగల చేద్దామని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం కేంద్రంలో ఈరోజు అమరాబాదు మండల అధ్యక్షులు గోలి రాజు ఆధ్వర్యంలో మండల సమావేశాన్ని నిర్వహించారు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా క్షేత్రస్థాయిలో బిజెపి బలపడాలి అంటే సెప్టెంబర్ 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు కిసాన్ మోర్చా నాయకులు చంద్రయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి అశోక్ జబ్బు కృష్ణ యాదవ్ పరమేశ్వర్ రామకృష్ణ గౌడ్ పాల్వాయి రాజు సత్యం శంకర్ గౌడ్ కుమార్ అనిల్ శాంతి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# దోమలు వ్యాప్తి కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

## - ఫీవర్ సర్వే చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో నిలువ నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం డ్రై డే కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు పారిశుధ్య కార్యక్రమాలు, వివిధ గ్రామాల్లో వచ్చిన ప్రాంతాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. కొత్తకోట మున్సిపాలిటీలో 4, 11వ వార్డులు, మదనాపూర్ మండలంలో గోపన్ పేట ప్రాథమిక సబ్ సెంటర్, నర్సింగాయపల్లి, మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొత్తకోట మండలం నాటెవల్లి గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. జ్వరం వచ్చిన ప్రాంతంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను శుభ్రం చేయించి పాజిటివ్ వచ్చిన ఇంట్లో పేరత్ర్యన్ మందు పిచికారి చేయించాలని సూచించారు. వైద్య, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో పని చేసి మరిన్ని పాజిటివ్ కేసులు కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. గోపన్ పేట ప్రాథమిక సబ్ సెంటర్లో మొక్కను నాటిన కలెక్టర్ అవుట్ పేషంట్స్ రిజిస్టరు, మందుల నిల్వ రిజిస్టర్‌ను పరిశీలించారు. మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించుకున్న జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఈ మధ్యకాలంలో వచ్చిన అవుట్ పేషంట్లు, అందులో జ్వరంతో వచ్చిన వారు ఎంతమంది, ఎంత మందికి రక్త నమూనాలు సేకరించారు వాటిలో పాజిటివ్ కేసులు ఎన్ని అని ప్రశ్నించారు. బర్త్ ప్లాన్ ఈ.డి.డి రిజిస్టరు ను పరిశీలించారు. రక్త పరీక్షలు సరిగ్గా చేస్తున్నారా లేదా అని పరిశీలించడానికి కలెక్టర్ స్వయంగా రక్త నమూనా ఇచ్చి డెంగ్యూ, సి.బి.పి. పరీక్షలు చేయమని ల్యాబ్ టెక్నీషియన్ కు ఇచ్చారు. రక్త పరీక్ష నిర్వహించిన విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

***- నాటేవల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్***

కొత్తకోట మండలంలోని నాటేవల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాలను కలక్టర్ సందర్శించారు. పాత పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడాన్ని గమనించిన కలెక్టర్ మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి రేపటిలోగా ఇవ్వాలని పంచాయతీ రాజ్ డి. ఈ ని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేసిన పనులను పరిశీలించారు. జిల్లా వైద్య శాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. ప్రవళిక, కొత్తకోట ప్రత్యేక అధికారి స్వరణ్ సింగ్, మదనాపూర్ ప్రత్యేక అధికారి మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ సూర్య కుమార్, తహశీల్దార్లు జి. బాల్ రెడ్డి, అబ్రహం లింకన్, ఎంపీడీఓ లు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## - ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** వృత్తివిద్య కోర్సుల ద్వారా యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని పాలెం గ్రామంలో వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా ఉపాధి లభించడం సాధ్యం కాదని సమాజంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని గుర్తించి నైపుణ్యాభివృద్ధి తో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కారుల వినియోగం పెరగడానికి గుర్తించి సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటుచేసిన యజమాని సొప్పరి పరుశరాములును ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మిద్దె రాములు, అమృత్ రెడ్డి, గంగన మోని తిరుపతయ్య, కర్నాటి తిరుపతయ్య, గోవిందు రామకృష్ణ, నాగరాజ్, చటమోని తిరుపతయ్య, వాలియా నాయక్, చిక్కోండ్ర రాములు, నగేష్, స్టార్ రాజు, హనుమంత్ రెడ్డి, బంగారయ్య, సొప్పరి బాలస్వామి, కాశి, శేఖర్, జయకృష్ణ తదితరులు ఉన్నారు.

# రోడ్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతాం : జిల్లా ఎస్పీ డి జానకి



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడతాం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎలిమెంట్ వాడాలి అని. ఎస్పీ జానకి అన్నారు. శుక్రవారం నాడు దేవరకద్ర పోలీస్ స్టేషన్ ను ఎస్పీ డి జానకి ఆకస్మికతనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతం పోలీస్ స్టేషన్లో ఉన్న ఫైల్స్ రికార్డులను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు విలేకరుల సమావేశంలో. వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ జానకి సూచించారు. గణేష్ ఉత్సవాల దృష్ట సమస్యత్మక ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ ని వాడేటప్పుడు విద్యుత్ అధికారులు అనుమతి తీసుకోవాలని, మండపాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండపాల దగ్గర మైకులు వేసేవారు రాత్రి 10 గంటల తర్వాత బందు చేయాలని తెలిపారు. డీజేలు పెట్టరాదనీ స్థానిక ఎస్సై ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు సిఐ రామకృష్ణ దేవరకద్ర ఎస్సై నాగన్న చిన్నచింతకుంట ఎస్సై శేఖర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో రేషన్ డీలర్ మృతి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రేషన్ డీలర్, సీపీఐ మండల నాయకుడు వెంకటరమణ (57) శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని వెల్గొండ గ్రామానికి చెందిన వెంకటరమణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. 40 ఏళ్లుగా సీపీఐ పార్టీలో క్రియాశీలకంగా ఉండి పేదల పక్షాన పోరాటం చేశాడని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈర్ల చంద్రమౌళి, మండల కార్యదర్శి పులిదండ కృష్ణాజీ, సీపీఐ నాయకులు గంగాధర్, భూపేష్, మంగపేట శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుగ్గని నాగన్న ఆయన సేవలు గుర్తు చేసుకొని ఆయన మృతి వెల్గొండలో పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

**THE COURT OF THE MACT CUM DISTRICT JUDGE : AT MAHABUBNAGAR**

O.P. NO. 497 OF 2019

Between:
Billakanti Pavani & others ...Petitioners

AND

Thippa Reddy & others ...Respondents

**NOTICE**

To

6. B. Raju S/o late B. Venkat Setty, Age; 39years, R/o. Plot no.604, weakers section colony, VTC Kallur, PO Sap Camp- Kurnool. A.P. 518003,
7. Nukkala Jayasree W/o N. Nagaraju, Age; 41 years, H.No.37-37/1, Vallabh Nager, Ward 13, Wanaparthy Proper and Dist. Telangana, 509103,
8. B. Padmaja W/o Venkatesh, Age; 47years, H.No.20-38, Poola Bazaar, Kurnool proper, A.P. 518001,
9. B. Bhadraiah S/o late B. venkat Setty, Age; 48 years, Plot no.604, weakers section colony, VTC Kallur, PO Sap Camp- Kurnool. A.P. 518003,
10. A. Veeramma W/o A. Sudhaker, Age; 55 years, H.No.37-37/1, Vallabh Nager, Ward 13, Wanaparthy Proper and Dist. Telangana, 509103,
11. P. Laxmidevi S/o Narsimhaiah Setty, Age; 58 years, H.No. 5-72, kothageri, Uppala village, Ieeja mandal, Gadwal Dist. Telangana, 509135.

Take notice that the above O.P., field for compensation U/s: 166 of M.V. Act, 1988 against the respondent No.1 to 11 and it is posted on 18-09-2024 for your appearance in person or through an advocate in case failed to appear before this Hon' ble Court on 18-09-2024 at 10:30 A.M., otherwise the petition will be decided ex-parte.

**"BY RDER OF THE COURT"**

**K. SREENIVAS REDDY, Advocate,**
**Mahbubnagar. Cell No. 9848314535**

## రైతు రుణమాఫీ తప్పొప్పులను సరి చేసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి అరవింద్



**అమరచింత, మేజర్ న్యూస్:** రైతు రుణమాఫీ పథకంలో రైతుల ఆధార్ కార్డులలో పేర్లు, పంట రుణమాఫీ ఖాతా లో పేర్లు తేడాగా ఉన్నట్లయితే సంబంధిత బ్యాంకు అధికారులను సంప్రదించి సెప్టెంబర్ 7వ తారీకు లోపు ఖాతాలను సరి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అరవింద్ కోరారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని మిట్ట నందిమల్ల, ఈర్లదిన్నె గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అరవింద్ మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం అమలు చేసిన రెండు లక్షల రుణమాఫీలో రైతులకు సక్రమంగా రుణమాఫీ జరగడం లేదని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ ఎలాంటి అపోహలకు తావివ్వకుండా రుణమాఫీ చేసుకునేందుకు రైతులందరూ తమ తమ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలను సరిచేసు కోవాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మల్లేష్, మిట్ట నందిమల్ల మాజీ సర్పంచు సర్వారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీని బలోపేతం చేయాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుమారస్వామి అన్నాడు శుక్రవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యం జరిగిన సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రతి గ్రామంలో బూతు నందు పార్టీని బలోపేతం చేస్తూ ప్రతి బూతు నందు ఎనిమిది వందల మంది నీ సభ్యత కార్యక్రమంలో భాగ్యసాములు చేయాలని జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు భారతీయ జనతా పార్టీ భారతదేశం నందు అతి పెద్ద పార్టీగా అవతరించి తిరుగులేని దశగా ఉండాలంటే ప్రతి బూతు నందు 800 మంది సభ్యత్వం కలిగి ఉండాలని కార్యకర్తలకు వివరించారు ఈ సమావేశానికి బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు మాధవరెడ్డి నారాయణ మండల జనరల్ సెక్రటరీ నాగరాజు రాఘవేందర్ రాము బూతు లెవెల్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతుల వివరాలు సేకరించిన అధికారులు



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని ధర్మవరం గ్రామంలో శుక్రవారం రేషన్ కార్డు లేని రైతుల వివరాలను రుణమాఫీ అమలు కోసం ప్రత్యేక యాప్ లో నమోదు చే సిన మండల వ్యవసాయ అధికారి రవికుమార్. మండలంలోని రుణమాఫీ కానీ రైతులు ప్రత్యేక యాప్ లో వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమాని ఏ డి ఏ సక్రియ నాయక్. పరిశీలించి మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులు మండల వ్యవసాయ అధికారికి పూర్తి వివరాలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ వేదవతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ బిజెపి

### - భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరైన జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి




**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వేగవంతంగా సభ్యత్వ నమోదు చేయించాలి పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వాలు చేయించాలి. ప్రతి కార్యకర్త 100 మందిని చేర్పించాలి భవిష్యత్తులో పదవులు కావాలన్నా.. తెలంగాణాలో అధికారం లోకి రావాలన్నా సభ్యత్వాలు పెరగాలిపార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా ఓ యజ్ఞంలా పూర్తి చేయాలనీ పిలుపునిచ్చారు సభ్యత్వ నమోదుపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తెలంగాణాలో భవిష్యత్తులో అధికారంలోకి రావాలంటే పార్టీ మరింత బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ప్రతి బూత్ లో 75% మెంబెర్ షిప్ చేయించాలి. ఛాలెంజింగా తీసుకొని సభ్యత్వాలు పెంచుకోవాలి. స్థానిక సంస్థల్లో గెలిస్తేనే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తాం 2029 ఎన్నికలే లక్ష్యంగా ఈ సభ్యత్వ నమోదు చేపట్టాలి పదవులు రావాలంటే మీరంతా కష్టపడి పని చేయాలి. పార్టీని బలోపేతం కావాలంటే సభ్యత్వాలు పెరగాలి. ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి. కొత్త, పాత బేధభిప్రాయాలూ లేకుండా అందరూ కలిసికట్టుగా పని చేయాలి ప్రతి వ్యక్తిని కలిసి బీజేపీలో చేర్పించేలా చూడాలి ప్రస్తుత దేశ, విదేశీ పరిస్థులను ప్రజలకు వివరించాలి సభ్యత్వం తీసుకునే వ్యక్తి పూర్తి వివరాలు మన దగ్గర ఉండాలి వచ్చే ఎన్నికలకు ఈ సభ్యత్వ డేటానే కీలకం భవిష్యత్తులో మీకంటూ ఒక పదవీ రావాలంటే మీరు కష్టపడి పని చేయాలి.దేశంలో వేలాది పార్టీలో ఉన్న ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుంది అని నిజమైన సెక్యులర్ పార్టీ బీజేపీ అని అన్నారు. మిగతా పార్టీలు కొందరికి మాత్రమే పనిచేస్తున్నాయి, మరియు దాదాపు అన్ని పార్టీలు కుటుంబ పార్టీలు, కుంభకోణాల స్వార్థ రాజకీయ పార్టీలుగా మిగిలాయని అన్నారు సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదటి సభ్యత్వం తీసుకుంటారు మంగళవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ప్రారంభమవుతుంది, సెప్టెంబర్ 4 మరియు 5 మన జిల్లా కేంద్రాలలో ప్రారంభమవుతుంది సెప్టెంబర్ 6వ తేదీ మండల కేంద్రాలలో ప్రారంభంతో పెద్ద ఎత్తున సభ్యత్వాలు చేయాలని ప్రతి పోలింగ్ బూత్‌లో 200 మందికి తగ్గకుండా సభ్యత్వాలు చేయాలని అన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో ఈ సభ్యత్వం చాలా ఉపయోగపడుతుందని జిల్లాలో డీకే అరుణమ్మ నాయకత్వంలో పెద్ద ఎత్తున మెజార్టీ సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీలు జడ్పిటిసిలు మరియు జిల్లా పరిషత్ చైర్మన్ కైవసం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కిష్టన్న, మండల అధ్యక్షుడు రాజేషయ్య, రాజు, ప్రతాప్ రెడ్డి, వేమారెడ్డి, శేఖర్ రెడ్డి, నర్సింలు, సుధాకర్ రెడ్డి, రాజశేఖర్, సురేష్, శీను, లక్ష్మన్న, గజేంద్ర, తిప్పన్న, యువరాజ్, చారి, సవరన్న మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అయిజ సింగిల్ విండో... సహకార సంఘాలకు ఆదర్శం

### - జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాసులు



**ఐజ మేజర్ న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (%ూాజూ%) కేవలం రుణాలు మంజూరు చేసే సంస్థలుగా మాత్రమే కాకుండా, రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జోగులాంబ గద్వాల జిల్లా నూతన సహకార శాఖాధికారి (%ణజూ%) జి. శ్రీనివాసులుఅన్నారు. నల్గొండ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఆయన శు క్రవారం నాడు అయిజ సింగిల్ విండోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు సరసమైన ధరకు అందుబాటులో లేకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను అధిగమించేందుకు అయిజ %ూాజూ% స్వయంగా రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులను విక్రయించడం అభినందనీయమని అన్నారు. సొసైటీ ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌ను పరిశీలించిన శ్రీనివాసులు, తాను గత 15 సంవత్సరాలుగా నల్గొండ జిల్లాలో పనిచేశానని, ఎక్కడా కూడా ఇటువంటి సూపర్ మార్కెట్ ఏర్పాటు కాలేదని,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఇదే ప్రథమమని, కేవలం 10 నెలల్లోనే ఊహించని స్థాయిలో వ్యాపారం జరగడం సంతోషకరమని అన్నారు. సొసైటీ రికార్డులను పరిశీలించిన ఆయన, నాలుగు సంవత్సరాల క్రితం కోటి 25 లక్షల రూపాయల నష్టాల్లో ఉన్న ఈ సొసైటీ, ప్రస్తుతం కోటి రూపాయలకు పైగా నష్టాన్ని తగ్గించడమే కాకుండా, ఎలాంటి ఓవర్ డ్యూ లేకుండా, సకాలంలో రుణాలను రెన్యువల్ చేయించడం అభినందనీయమని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం కేవలం 7 మంది సిబ్బందితో ఉన్న ఈ సొసైటీ, ప్రస్తుతం 19 మందికి ఉపాధి కల్పిస్తోందని, ఇది అధ్యక్షుడు మరియు పాలకవర్గం సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనమని శ్రీనివాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్ బోయ ఉసేని, కార్యదర్శి మల్లేష్, సిబ్బంది జీవన్, శ్రీనివాస్, రఘు, భక్త ప్రహల్లాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓకు వినతి పత్రం అందజేసిన బీజేపీ మండల నాయకులు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండలంలో ఎంపీడీవోను కలిసి వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం మంజూరు కోసం వివిధ రకాల వృత్తుల వారు గతంలో ఈ మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల లబ్ధిదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ విషయం గురించి శుక్రవారం మండల బిజెపి అధ్యక్షుడు వంగూరు రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల ఎంపీడీవో ను కలిసి, అప్లై చేసుకున్న లబ్ధిదారుల వివరాలను పంచాయతీ కార్యదర్శుల ద్వారా విచారించి త్వరగా కలెక్టర్ ఆఫీసుకు నివేదిక పంపి ఇట్టి చేతివృత్తుల లబ్ధిదారులందరికీ విశ్వకర్మ యోజన పథకం ద్వారా వెంటనే లోన్లు మంజూరు చేసి అమలు పరచాలని వినతి పత్రం అందజేసి కోరారు. ఎంపీడీఓ కూడా సానుకూలంగా స్పందించి తొందరగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొండా వెంకటేశ్వర్లు శెట్టి, బంగారు రవి, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ యాదవ్‌లతో పాటు మండల నాయకులు అమర్నాథ్ శెట్టి, తిరుమలాయపల్లి కురువన్న, అగ్రహారం భాస్కర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఐజ పాఠశాలల దుస్థితిపై అఖిలపక్షం ఆందోళన



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల లేమి, మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించడం, అపరిశుభ్రత, తరగతి గదుల కొరత వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అఖిలపక్షం ఎంఈఓ దృష్టికి తీసుకువచ్చింది. భరత్ నగర్, దుర్గ నగర్ తో పాటు మండలంలోని సింధనూరు తదితర గ్రామాల పాఠశాలల్లో ఈ సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. తాగునీటి కొరత, ఉపాధ్యాయుల కొరత, చుట్టుప్రక్కల గోడల నిర్మాణం వంటి సమస్యలు కూడా ఉన్నాయని తెలిపారు.జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లి, ఐజ మండల విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంఈఓ కి విజ్ఞప్తి చేశారు. “మన ఊరు – మన బడి” పనులు పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ అధికారుల లోపభూయిష్ట ప్రణాళికల వల్ల పాఠశాలల దుస్థితి తీవ్రంగా ఉందని తెలిపారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చూడాలని, ఐజ కేజీబీవీ పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కి సూచించారు. పాఠశాలల సమస్యలపై ఆయన కి వినతిపత్రం సమర్పించారు.

## వర్తక వ్యాపార సంఘం నూతన కమిటీ ఎంపిక



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రం లోని వర్తక వ్యాపారస్తులు శుక్రవారం భక్త మార్కండేయ ఆలయం లో సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ విజయ్, తోకలి రమేష్‌లు తెలిపారు. పట్టణంలోని వివిధ వ్యాపార వృత్తులలో కొనసాగి స్తున్న దుకాణదారులందరూ వ్యాపార సంస్థలను మూసివేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆలంపల్లి ఈశ్వరయ్యశెట్టి, అధ్యక్షులుగా తాటికొండ విజయ్, ప్రధాన కార్యదర్శిగా తోకలి రమేష్ నాయుడు, ఉపాధ్యక్షు లుగా నరసింహులు గౌడ్, షంషీర్, సహకార దర్శులుగా ఎండి సలాం, బీసీ రెడ్డి, కోశాధికారిగా చిన్ని రమేష్, ముఖ్య సలహాదారులుగా విజయ్, కలాం పాషా, వెంకటయ్య, సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా జనార్దన్ శెట్టి, రాజశే ఖర్ శెట్టి, మాదన్న,జాల్గి నరసింహ, శంకర్ లింగం, తిమ్మారెడ్డి, సీసీ వెంకటేష్, పారుపల్లి ఉషన్న, వెంకట్ రాములులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పాఠశాల రికార్డులను పరిశీలించిన ఎంఈఓ అశోక్ కుమార్



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని కొండపేట మరియు యుపిఎస్ తిమ్మాపూర్ పాఠశాలలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ పాఠశాలను తనిఖీ చేశారు పాఠశాల రికార్డులను పరిశీలించారు కొత్తగా చేరిన విద్యార్థుల నమోదును పూర్తి చేయాలని మరియు కొత్త అడ్మిషన్ల వివరాలు వేగంగా యుడైస్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. మరియు విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలను చూడడం జరిగింది. విద్యార్థులకు వారానికి మూడు గుడ్లు పెట్టాలని మరియు రాగి జావా వారంలో మూడు రోజులు విద్యార్థులకు ఇవ్వాలని పాఠశాల హెచ్ఎం కి సూచించడం జరిగింది అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కూడా పరిశీలించడం జరిగింది. ఎంఈఓ వెంట ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలి



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలో ఆర్.అండ్.బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మరో ముగ్గురు బీసీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని, హోం శాఖ, విద్యాశాఖలను బీసీలకే కేటాయించాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు,ఆరు గ్యారంటీలు అమలుతో పాటు మా ఏడవ గ్యారెంటీ సామాజిక న్యాయమని దళితులను పాలకులను చేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీపై నేటి వరకు కార్యాచరణ ఎందుకు రూపొందించలేదని ప్రశ్నించారు. బిసి కుల గణన చెప్పట్టి, జనాభా దమాషా నిష్పతిన స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ లు కల్పించాలని, రిజర్వేషన్ లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సోమప్ప, లక్ష్మయ్య, వెంకట్ రాములు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ భగవానుని ఊరేగింపు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ స్వామి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర భగవానుల వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక రఘుపతి పేట, నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణ భగవానుని ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆరు రోజులపాటు శ్రీకృష్ణ భగవానుని ప్రతిమను ఉంచి నిత్య పూజలు చేశారు, ఊరేగింపు కార్యక్రమంలో మహిళల కోలాటాలు, భజన కీర్తనలతో గ్రామమంతా మారుమోగింది, భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నికైట్ పోటీలకు ఎంపికైన బాలబాలికలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఈటెల రాజేందర్ ఎంపీ, శ్యాంసుందర్రావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి .దీప ఆధ్వర్యంలో శుక్రవారం సాయి జ్యోతి ఉన్నత పాఠశాల గ్రౌండ్ మక్తల్ యందు నారాయణపేట జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ బాల బాలికల పోటీలను జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి. గోపాలం, పాఠశాల చైర్మన్ నరసింహులు ముఖ్య అతిథులుగా హాజరై, క్రీడాకారులను పరిచయం చేసుకొని టెన్నికాయిట్ క్రీడలను ప్రారంభించారు. మక్తల్ యందు జిల్లాస్థాయి టెన్నికాయిట్ ఎంపికలను నిర్వహిస్తున్న కార్యదర్శి బి.దీపను అభినందించారు. కార్యదర్శి బి.దీప మాట్లాడుతూ... ఈ జిల్లా స్థాయి ఎంపికలో జిల్లా నలుమూలల నుండి100 మంది బాలబాలికలు పాల్గొన్నారని బి.దీప తెలిపారు. రాష్ట్ర సబ్ జూనియర్స్ టెనికైట్ పోటీలకు ఎంపికైన బాలికలు కే. బిందు, భావన శ్రీ,కీర్తన ధన్వాడ కీర్తి, అశ్విని మక్తల్ బాలురు బి. శ్రావణ్, శంకర్ ధన్వాడ అజయ్ కుమార్, శ్రీనివాస్ ,కార్తికేయ మక్తల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలబాలికలకు కోచ్ మేనేజర్ గా పిడి. తులసీదాస్ ధన్వాడ వ్యవహరిస్తారని బి.దీప తెలిపారు .వీరు సెప్టెంబర్ 1 నుండి 3 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని బి .దీప తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్ని కైట్ పోటీలకు ఎంపికైన బాలబాలికలకు విశ్రాంత బి.గోపాలం మెమొంటోళ్లను, మెడల్స్ ను అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీపను, పాఠశాల చైర్మన్ నరసింహులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైకిల్ కార్యదర్శి బి.గోపాలం, సాయి జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులు నరసింహులు, వెంకటయ్య, గోపాల్ రెడ్డి ,రవి శంకర్ రెడ్డి ,పి ఈ టి లు తులసీదాస్, అమ్రేష్, రమేష్ కుమార్ ,దామోదర్, రాకేష్ ,ఆంజనేయులు, డి. రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా జరిగిన లోకాయపల్లి లక్ష్మమ్మ శ్రావణమాస ఉత్సవాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శ్రావణమాస ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఉదయం ఐదు గంటలకు అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన అలంకరించి మహా మంగళారతితో భక్తులు దర్శనార్థమయ్య పూజారి అమ్మవారిని అలంకరించి ఉన్నారు. అదేవిధంగా ఉదయం 8 గంటలకు ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ శ్రీరాం బాబు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ఉదయం 11 గంటలకు నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి లక్ష్మమ్మతను ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకోవడం జరిగింది. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రసాద వితరణ మంచినీటి సౌకర్యాలు పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు సాధారణంగా ఎమ్మెల్యేను సన్మానించడం జరిగింది ఏ క్లాస్ పూర్ రోడ్డు నుండి శ్రీకృష్ణ మందిరం వరకు బీటి రోడ్డును ఏర్పాటు చేసినట్లయితే భక్తులకు రవాణా సౌకర్యార్థం ఎంతో మేలు కలుగునని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ వెంబడే వచ్చే అమ్మవారి జాతర మహోత్సవం వరకు వరకు తప్పకుండా రోడ్డును వేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అందుకుగాను ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఎంత సంతోషం వ్యక్తం చేసినారు ఇట్టి జాతర మహోత్సవంలో లక్ష్మమ్మదేవాలయమును,ఆంజనేయ స్వామి దేవాలయం, కాలఅమ్మ మాతను శ్రీకృష్ణ దేవాలయం పలు దేవాలయాలను భక్తులు దర్శనం చేసుకుని మొక్కుబడలు తీర్చుకోవడం జరిగింది అదేవిధంగా ఇట్టి జాతర మహోత్సవంలో రేటపట్ల కార్యక్రమమం, జాతర కార్యక్రమంలో పేట సిఐ, ఎస్ఐ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు వారి బృందంతో తగిన ఏర్పాట్లను చేయడం జరిగింది. బిర్లాశక్తి కంపెనీవారు అమ్మవారి ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ దినేష్ లాహోటి బంగూర్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి జాతర మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేముల మధుసూదన్ రెడ్డి, కోశాధికారి లప్ప అశోక్, ఉపాధ్యక్షులు కన్నా జగదీష్, లడ్డు రాధాకృష్ణ, శశికాంత్ యాదవ్, సభ్యులు చంద్రశేఖర్ గౌడ్, పిల్లి నరసింహులు, దినేష్ లకోటి, సంతోష్ నామాజీ, ఉషాప్ప కే ఆనంద్, ఆర్ భాస్కర్ రెడ్డి, మరియు లక్ష్మమ్మత మహిళా కమిటీ సభ్యులు, గ్రామ ఎక్స్ ఎంపిటిసి రామ్ రెడ్డి మరియు భక్తులు పాల్గొని జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలి

**- మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి లక్ష్మప్ప**





**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో డ్రై డే ను పగడ్బందీగా నిర్వహించాలని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, మత్స శాఖ జిల్లా ఉపాసంచాలకులు లక్ష్మప్ప అధికారులకు ఆదేశించారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో డ్రైడే కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక ప్రత్యేక అధికారి లక్ష్మప్ప హాజరై అవార్డులోని పరిసర పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలపు సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆ వార్డులోని మురుగు కాల్వలను, పరిసరాలలో ఉన్న చెత్తాచెదారంను పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. అలాగే ఆ వార్డులోని సరస్వతి శిశుమందిర్ లో చదువుతున్న విద్యార్థులను లక్ష్మప్ప పరిశీలన చేశారు. విద్యార్థుల చదువులో పట్ల, ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పురపాలక సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ నూరుల్ నజీబ్, చైర్ పర్సన్ వి. మంగమ్మ, వాడు ఆఫీసర్లు మునిస్వామి, గోపాల్, స్వామి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు వచ్చిన భక్తులకు షీ టీం అవగాహన సదహస్సు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట లోకాయపల్లి లక్ష్మమ్మ జాతర వద్ద షీ టీం పోలీసులు జాతరకు వచ్చిన భక్తులకు షీ టీం పై, మహిళ నేరాలు చిన్న పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు, సైబర్ నేరాలు మొదలగు విషయాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన లైంగిక వేధింపులకు గురైన షి టీమ్ పోలీసులకు సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు తెలుపాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

### - అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్



**లింగాల, మేజర్ న్యూస్:** మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తన ఔదార్యాన్ని చాటుకుని అందరికీ స్ఫూర్తిగా అచ్చంపేట అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ నిలిచారు.వివరాలలోకి మండల పరిధిలోని చెన్నంపల్లి మృతి చెందిన బొగ్గు శాంతయ్య సతీమణి పార్వతమ్మ పార్థీవ దేహం వద్ద శుక్రవారం పుష్పగుచ్ఛం ఉంచి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు అందించడంతో పాటు 25 కేజీల బియ్యాన్ని అందజేసి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఈ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తో పాటు వ్యక్తిగతంగా తాను కూడా అన్నివిధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ ,దస్తగిరి తదితరులు ఉన్నారు.

## నా భర్తే కాలాయముడు

### - ఎస్.ఐ.కు నాకు ఎలాంటి సంభంధం లేదు

### - మీడియా ముందు వాపోయినా భాధిత మహిళా

**ఆలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా లో పనిచేస్తున్న ఒక ఎస్ .ఐ . పై ,కానిస్టేబుల్ భార్య కు ఎస్.ఐ.కు అక్రమ సంభంధం పై వచ్చిన పుకార్లు నిజం కాదని కానిస్టేబుల్ భార్య రమాదేవి శుక్రవారం రోజు మీడియా ముందు తెలిపారు. తన భర్త మురళీధర్ నిత్యం తనను అనుమానం తో వేధించేవాడని, ప్రతి రోజు భౌతికంగా దాడి చేయడమే కాకా అనేక చిత్ర హింసలకు గురిచేసేవాడని ఆమె తెలిపారు. శుక్రవారం ప్రచార మధ్యమాలలో వచ్చిన వార్తలను ఆమె తోసిపుచ్చారు. ఒక ఎస్ఐకు నాకు అక్రమసంభంధం తన భర్త కావాలని పుట్టించాడని అసలు ఆఎస్.ఐ. కు నాకు ఎలాంటి సంభంధం లేదని మీడియా ముందు వాపోయింది. తన భర్త మురళీధర్ తనను భౌతికంగా దాడి చేసాడని తన పుట్టింటి వద్ద కొల్లాపూర్ నియోజకవర్గం లోని కోడేరు మండలం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని, అలాగే గద్వాల పట్టణం లో తన సోదరి పై ఈ నెల 24 న తన భర్త కానిస్టేబుల్ మురళీధర్ భౌతికంగా దాడి చేయడం తో గద్వాల పోలీస్ స్టేషన్ లో తన సోదరి కూడా పిర్యాదు చేయడం జరిగిందన్నారు. రెండు చోట్ల ఎఫ్. ఐ .ఆర్ .నమోదు కావడం కూడా జరిగిందని ఆమె తెలిపారు. కేవలం కక్ష సాధింపు కోసమే తన పై అక్రమ సంభంధం ఎస్. ఐ. కు తన భర్త మరళీధర్ అంటకడుతున్నాడని ఆమె వెల్లడించారు. తన భర్త నుండి తనను కాపాడాలని ఆమె మీడియా కు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పోలికపాడు గ్రామానికి చెందిన ఎండి ఆదామ్ (50) మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాలు ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వడ్డేమాన్ వెంకటస్వామి ఉపాధ్యక్షులు ఏదుట్ల రవి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్ణాకర్ ఉపాధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి మాజీ అధ్యక్షుడు అబ్దుల్ నాయకులు నక్క బంగారయ్య మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ మైనార్టీ నాయకులు ఎండి నిరంజన్ కుద్రత్ చాంద్ పాషా సత్తార్ తదితరులున్నారు.

## నిప్పంటించుకొని మహిళ మృతి

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని చోటు చేసుకుంది స్థానిక ఎస్సై నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గంగారం శారద వయసు 35 సంవత్సరాలు అనే మహిళ కుటుంబ విషయంలో తన భర్త రాజుతో గొడవపడి తన ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకోగా చికిత్స గురించి నాగర్కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోగా డాక్టర్లు మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్ రిఫర్ చేశారు హైదరాబాద్ తీసుకొని పోతుండగా మార్గమధ్యంలో కట్టాల వద్ద శారద కాలిన గాయాలతో చనిపోయినది వీరికి ఒక కుమారుడు కలడు. మృతురా లి తమ్ముడు మిద్దె వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు పై తెలకపల్లి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యారంగం పై సిఎం సమీక్ష చేసి సమస్యలు పరిష్కరించాలి

### -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ఉంది కాబట్టి విద్యారంగం పై సమీక్ష చేసి సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి సరికాదని వెంటనే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యాసంస్థలు ఏర్పాటు అయ్యేల కృషి చేయాలని ట్రిబుల్ ఐటీ వెంటనే ఏర్పాటు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ , డిమాండ్ చేశారు .శుక్రవారం స్థానిక సురవరం వెంకటరమణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి హాజరయ్యారు .ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ లు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతమవుతుందని, గురుకుల విద్యార్థుల మరణాలు బాధాకరమని గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు వారికి ఉన్న సమస్యలు పరిష్కరించి కల్పించి విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని గురుకులాల్లో జరిగిన మరణాలపై విచారణ జరిపించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెపుతున్న సిఎం రేవంత్ రెడ్డి మీ వద్దే విద్యాశాఖ ఉంది కదా మరి ఎందుకు విద్యారంగానికి ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయటం లేదని పుట్ట లక్ష్మణ్ ప్రశ్నించారు. విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ఎలక్ట్రిక్ స్కూటీలు, అయిదు లక్షల విద్యార్థి భరోసా కార్డు లు మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు హామీలను వెంటనే అమలు చేయాలని, హామీల అమలకు విద్యరంగ సమస్యల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే సమీక్ష చేసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, మే 21న యూనివర్సిటీల వీసీల పదవి కాలం ముగిసిందని 15 రోజుల్లో పూర్తి స్థాయి వీసీ లను నియమిస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ వీసీల నియామకం చేపట్టాక పోవడం సరికాదని ఇంచార్జ్ వీసీ ల వల్ల యూనివర్సిటీ లల్లో విద్య ప్రమాణాలు తగ్గుతున్నాయని వెంటనే సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహించి యూనివర్సిటీలకు పూర్తి విసిలను నియమించాలని , పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా బిఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేస్తామని చెప్పి ఇప్పుడు పాతవి ,కొత్తవి అనడం సరికాదని రేవంత్ రెడ్డి ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని సిఎం నాన్చుడు విధానం సరికాదని వెంటనే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్రంలోని సంక్షేమ హాస్టలల్లో మౌలిక వసతులు కల్పించి అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు కొత్త భవనాలు నిర్మించి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి బాలకిషన్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్. సి.రాజు జిల్లా నాయకులు సురేష్ ,మధు, శేఖర్ ,నరేష్ ,రాజశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ ద్వారా వనపర్తి జిల్లాలోని జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పెషల్ సమ్మరీ రివిజన్, దోమల నివారణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇంటింటి సర్వేలో వనపర్తి జిల్లా చాలా వెనుకబడి ఉందని సర్వే వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటింటి సర్వే ద్వారా 2008 కంటే ముందు పుట్టిన వారి జాబితా 2011 జనాభా లెక్కర ప్రకారం అప్పుడు 4-6 సంవత్సరాల వయస్సు ఉన్న యువత నుండి ఫారం (6) తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఎంతమంది ఉంటారో నివేదికను అందరూ తహశీల్దార్లకు ఇవ్వడం జరిగిందన్నారు. డెంగ్యూ నివారణ పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజలకు దోమల నివారణ పై అవగాహన కల్పించాలని అందుకు ఇంటింటికీ పాంప్లెట్స్ పంచడం, చెత్త సేకరణ ట్రాక్టర్ ద్వారా టామ్ టామ్ చేయించడం ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో జరగాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీవో పద్మావతి, డిపిఒ రమణమూర్తి, జడ్పి సిఇఓ యాదగిరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఉమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహన్, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మైదానంలో జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాఠశాల స్థాయిలో మొదటి బహుమతి గ్రౌండ్ ఉన్నత పాఠశాల,ద్వితీయ బహుమతి వైదిక పాఠశాల కళాశాల స్థాయిలో మొదటి బహుమతి ఐ టి ఐ కళాశాల,రెండవ బహుమతి ఎస్ వి ఎస్ కళాశాల జట్ల కు జిల్లా విద్య అధికారి అబ్దుల్ ఘని, ఉమ్మడి జిల్లా వాలీబాల్ ఆర్గనైజ్ సెక్రెటరీ చెన్న వీరయ్య , శ్రీ సాయి స్కూల్ వ్యవస్థాపక సభ్యులు పి. లలిత మొదలగు వారు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా అధికారి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. వ్యక్తి యొక్క సంపూర్ణ అభివృద్ధి క్రీడల ద్వారానే సాధ్యం అని తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు తప్పనిసరి ఆడాలని చూచించారు.ఉమ్మడి జిల్లా వాలీబాల్ ఆర్గనైజ్ సెక్రెటరీ చెన్న వీరయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక వత్తిడి తగ్గించి విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించుటకు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్ ఆర్గనైజ్ సెక్రెటరీ రమణ, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నర్సింలు,వేణుగోపాల్, లలితా, అక్తర్ పాషా, పర్వీన్, తాయప్ప, భగవంతు రెడ్డి, హెచ్.నర్సింహా, ఇమ్రాన్, ఆకాష్, దేవేందర్, విజయేందర్, తకిషా, బాబా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సామాజిక వర్గానికి కీడు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### - సెప్టెంబర్ 1న బహిరంగ సభను జయప్రదం చేయండి - ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మున్న భాష




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ముస్లిం సామాజిక వర్గానికి కేంద్ర ప్రభుత్వం కీడు చేస్తున్నదని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మున్న భాష అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంఐఎం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ 2024 చట్టం ద్వారా ముస్లిం సామాజిక వర్గానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. సవరణ చట్టానికి వ్యతిరేకంగా మొట్టమొదటిసారి మహబూబ్నగర్ పట్టణంలో మేధావులు, విద్యార్థులు, విద్యావేత్తలు కలిసి భారీర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కేవలం పదవి వ్యామోహంతో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గపు ఆలోచన విధానాన్ని ఎండ కట్టేందుకే ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముస్లిం సామాజిక వర్గం మీద ఎన్నడూ లేని విధంగా కక్ష పూరిత విధానాలు, అవలంబిస్తున్న ప్రభుత్వాల విధివిధానాలు చూస్తుంటే దేశాన్ని పగ ప్రతీకారాలతో నింపి అశాంతిని నెలకొల్పే దిశగా వీళ్ళ ఆలోచన సాగుతుందన్నారు. ముస్లింల మీద సోషల్ మీడియాలో ఎక్కడలేని నిందలు వేసి ఘోరంగా అవమానించడం, ఎదుటి వారి మనసులలో విషాన్ని నింపడం ఒక పనిగా పెట్టుకుని కొందరు వ్యక్తులు, కొన్ని సంఘాలు అదేపనిగా పనిచేస్తున్నాయన్నారు. ఇటువంటి కుట్రపూరిత పోస్టులు పెట్టే వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే చర్చ కూడా జరుగుతుందన్నారు. కావున సామాజిక విద్యా విద్యవేత్తలు, మేధావులు, విద్యార్థులు మొదలగు ముస్లిమ్స్ సామాజిక నాయకులు మెహబూబ్ నగర్ లోని షాలిమార్ ఫంక్షన్ హాల్ లో సెప్టెంబర్ 1న ఆదివారం సాయంత్రం 7 గంటలకు జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ బహిరంగ సభకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు చైర్ పర్సన్ ఖలీల్ సైఫుల్ల రెహమాన్, ఎంఐఎం పార్టీ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ఎంఐఎం జిల్లా సెక్రెటరీ ఇమాముద్దీన్, మండల అధ్యక్షుడు ఎండి రఫీ, జిల్లా జాయింట్ సెక్రెటరీ షర్ఫుద్దీన్, యువ నాయకులు అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగూడెం తండాలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ పాల్గొన్నారు. గ్రామంలో డెంగ్యూ , మలేరియా వ్యాధులు ప్రబలకుండా గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, పంచాయతీ కార్యదర్శి మద్దిలేటి ,ఏఎన్ఎం, ఆశ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పంచమా సిద్ధ లింగేశ్వరస్వాముల వారి జన్మదిన వేడుకలు



**మాగనూర్ మేజర్ న్యూస్:** నేరడగం గ్రామ పశ్చిమాద్రి విరక్తమత సంస్థానదీశులు శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వాముల వారి 34వ జన్మదినోత్సవ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం గుర్మిట్కాల్ తాలూకా శాసనసభ్యులు కందుకూరు శరణుగౌడతో పాటు ఉమ్మడి మాగనూర్,కృష్ణా మండలాల యువనాయకులు శివరాజ్ పాటిల్ ,వీరశైవ ఉమ్మడి మండల అధ్యక్షులు గురుప్రసాద్, బిజెపియం జిల్లా నాయకులు మంజునాథ్,మల్లన్ గౌడ, బసన్నగౌడ, నాగప్ప, అంజప్ప, అంబదాస్, రఘుపతి రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.

## త్రైత సిద్ధాంత శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండలం నగరాల గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో నేడు నగరాల గ్రామంలో శ్రీకృష్ణుని ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సి.కృష్ణయ్య మాట్లాడుతూ సర్వ మానవాళికి సంబంధించిన జ్ఞానం భగవద్గీతలో ఉందన్నారు సర్వ మతాలకు సమన్వయపరిచే త్రైత్ర సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలను అందరూ చదివి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవాలని వారు తెలిపారు. శ్రీకృష్ణ పూజలు నిర్వహించి పల్లకిలో శ్రీకృష్ణుని ఊరేగింపుగా గ్రామంలో శ్రీకృష్ణుని పాటలతో,కోలాటంతో భక్తులు అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మ దిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో త్రైత సిద్ధాంత కమిటీ సభ్యులు మరియు శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ నరేందర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేశపాల చందు మరియు గ్రామ ప్రజలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాక్సిన్ స్టోర్‌నీ తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా వాక్సిన్ స్టోర్ నీ ఆకస్మికంగా తనిఖీ చేసి వాక్సిన్ స్టోర్ రిజిస్టర్లను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా డి.ఎమ్. ఎచ్. ఓ.మాట్లాడుతు వాక్సిన్ నిల్వలు రెండు నెలలకు సరిపడ అందుబాటులో ఉన్నాయని ప్రణాళిక ప్రకారం కోల్డ్ చైన్ పాయింట్లకు సరఫరా చేయాలని, ఫార్మసీ స్టోర్లో మందులను మరియు టెస్ట్ కిట్లను ప్రణాళిక ప్రకారం ప్రాథమిక అరోగ్య కేంద్రాలకు పంపించాలనిసూచించారు, వాక్సిన్ నిల్వలు, మందుల నిల్వల నిర్వహణపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఏం.ఎచ్.ఓ డా. వెంకట్ దాస్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా రవి కుమార్ నాయక్, జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఫార్మసీ స్టోర్ మేనేజర్ సురేష్ కుమార్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ ఆర్. శ్రీనివాసులు, నర్సింహ, కళ్యాణ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్:** గట్టు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన మంద హుస్సేన్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై, వారిని శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్వో గా పని చేస్తూ నేడు పదవివిరమణ చేయబోతున్న హుస్సేన్ సార్ సేవలు మరువలేనివని గత 11 సంవత్సరాలుగా ఈ మండలంలో వైద్య రంగంలో చాలా సేవ చేశాడని ఈ పీహెచ్సీకి ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు నాయకులను ఆశా వర్కర్లను అంగన్వాడీ టీచర్స్ తో సమన్వయం చేసుకుంటూ తన బాధ్యతను ఎంత చక్కగా పిహెచ్సి లో మౌలిక వసతుల అభివృద్ధికి. 108 అంబులెన్స్ 102 అమ్మ ఒడి వాహనం అంబులెన్స్ ఏర్పాటుకు సబ్ సెంటర్ల అభివృద్ధికి మాతో ఎంతో సమన్వయంతో పనిచేసి వైద్య రంగ అభివృద్ధికి విశేష సేవలు అందించినందుకు కృతజ్ఞతలతో కూడిన అభినందనలు తెలియజేశారు గత 33 సంవత్సరాల నుంచి ఆరోగ్య శాఖలో సేవలు అందించిన హుస్సేన్ గారికి సహకరించిన కుటుంబ సభ్యులకు అభినందలు తెలిపారు... నేడు వారు ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలు అవసరమైతే మరల ఉపయోగించుకునే విధంగా జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప గారు ఏదైనా అవసరమైతే వారిని ఇదే శాఖలో కొనసాగించే విధంగా వైశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు సందర్భంగా వారికి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో సిద్ధప్ప,మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల మాజీ ఎంపీటీసీలు రంగస్వామి ఎస్ కృష్ణ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి, నల్లనగౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మప్ప ,పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, గద్వాల్ తిమ్మప్ప వి నాగన్న వైద్య సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలకు పోలీసు అనుమతి తప్పని సరి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




**నారాయణపేట మేజర్ న్యూస్:** గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని నారాయణపేట జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను మండపాల నిర్వహకులకు శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఎస్పి యోగేష్ గౌతమ్ పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం. నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. మంటపల నిర్వహాల సలహాలు సూచనలు స్వీకరించడం జరిగిందని అందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది మరియు పూర్తిస్థాయి పోలీస్ వారి సహకారం ఉంటుందని అదేవిధంగా మంటపల నిర్వాహకులు జిల్లా పోలీసు వారికి సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐలు శివ శంకర్, చంద్ర శేఖర్, దస్రు నాయక్, రామ్ లాల్, ఎస్ఐ లు, జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహ దినం -జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శనుటిజిఈ జేఏసీ పిలుపు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 1 న పెన్షన్ దినాన్ని పురస్కరించుకొని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన చేపడుతున్నామని దీనికి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహబూబ్నగర్ జిల్లా టీఈ జేఏసీ స్టీరింగ్ కమిటీ నాయకులు శుక్రవారం టీఎన్జీవో భవన్ లో సమావేశం నిర్వహించి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు పెన్షన్ రాక తీవ్ర ఆవేదన లో ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సిపిఎస్ విధానం స్థానంలో ఏకీకృత పెన్షన్ స్కీం పేరుతో కొన్ని మార్పులు చేసి యుపిఎస్ విధానాన్ని తీసుకువస్తుందని ఇది ఉద్యోగులకు ఆమోదయోగ్యం కాదని పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ ఏకైక పరిష్కార మార్గం అని టీ ఈ జె ఏ సి స్టీరింగ్ కమిటీ నాయకులు రాజీవ్ రెడ్డి, చంద్రనాయక్, ఎన్ వెంకటేష్ చంద్రకాంత్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సిపిఎస్, యుపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ ను పునరుద్దరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగులు,గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఇ జెఎసి) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిరసన తెలపాలని జెఎసి స్టీరింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయించడమైనది. జెఎసి భాగస్వామ్య సంఘాల నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు సెప్టెంబర్1 న ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు తెలంగాణ చౌరస్తాలో జరిగే నిరసన కార్యక్రమంలో నల్లబ్యాడ్జీలు, నల్ల దుస్తులు ధరించి నిరసన ప్రదర్శన లో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ స్టీరింగ్ కమిటీ సమావేశంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్, పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షులు శ్యామ్ బాబు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేష్, కే రవికుమార్ ఎస్టియు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, సిపిఎస్ ఉద్యోగ సంఘ నాయకులు చంద్రకాంత్, ..టీటియు జిల్లా జుర్రు నారాయణ, యాదయ్య, టీ పి టి ఎఫ్ మహమూద్ పెన్షనర్ల సంఘ నాయకులు సాయిల్ గౌడ్, పండిత పరిషత్ శ్రీరాములు, బి టి ఏ జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నరేందర్ లతోపాటు వివిధ సంఘాల నాయకులు హిస్టరీ ఇన్ కమిటీ సమావేశంలో పాల్గొని కార్యచరణ రూపొందించారు.

## ఇండియన్ బిజినెస్ స్కూల్‌తో ఎన్టీఆర్ కళాశాల అవగాహన ఒప్పందం




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ అండ్ పీజీ స్వయం ప్రతిపత్తి కళాశాల మరియు ఇండియన్ బిజినెస్ స్కూల్ మధ్య అవగాహనను పెంపొందించడానికి ప్రయోజనకరమైన ప్రాంతాలలో మూడు సంవత్సరాల పాటు ఉచితంగా కార్యకలాపాలు నిర్వహించుటకు సహకార విధానంపై శుక్రవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో గ్రాడ్యుయేషన్ తర్వాత ఆధునిక పోకడలకు కెరీర్ ను ఎంచుకోవడం అనే అంశంపై ఒకరోజు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో టి. సురేష్ డిప్యూటీ చీఫ్ మేనేజర్ (ఐ సి ఎఫ్ ఎ ఐ) ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ ఫైనాన్షియల్ అనాలసిస్ట్ ఆఫ్ ఇండియా బిజినెస్ స్కూల్, గారు మాట్లాడుతూ, ప్రస్తుతం వాడుతున్న ప్రతి వస్తువు కార్పోరేట్ కంపెనీ తయారుచేసినవే, అధిక నైపుణ్యాలు ఉంటేనే ఇలాంటి కంపెనీల్లో ఎంపిక కావచ్చు. కెరీర్ పురోగతి మార్గంలో అందరికి సహాయపడే వివిధ అంశాలపై లోతైన జ్ఞానాన్ని అందించడమే లక్ష్యం అంటూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్పొరేట్ కంపెనీల్లో ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఈ ఇండియన్ బిజినెస్ స్కూల్ ద్వారా విద్యార్థి మరియు ఫ్యాకల్టీ నాలెడ్జ్ అభివృద్ధి ప్రోగ్రాములు నిర్వహించడంలో అగ్రకామిగా ఉంది ఈ ఐ బి ఎస్ నిర్వహించే సెమినార్లు, వర్క్ షాపులు, సర్టిఫికెట్ కోర్సులు, మాక్ టెస్టులు, విద్యార్థి పోటీల విజేతలకు రివార్డ్స్ , అధ్యయన పర్యటనలు వీటిని ఆఫ్లైన్ లేదా ఆన్లైన్ ద్వారా అందిస్తుంది. ప్రథమంగా రాష్ట్రస్థాయిలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ను ఒప్పందంతో మా కళాశాలలోనే నిర్వహించబోతున్నందుకు కళాశాల తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు సెల్ కన్వీనర్ డాక్టర్. పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్. శ్రీదేవి, ఉషా లక్ష్మి ,వాసంతి, పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలను నడిపితే చర్యలు : ఎస్సై. సురేష్

**అమరచింత, మేజర్ న్యూస్:** మద్యం సేవించి వాహనాలను నడిపినట్లు అయితే వాహన చోదకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ హెచ్చరించారు. శుక్రవారం రాత్రి 7:30 గంటలకు అమరచింత మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు ఉన్న ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీని పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత మద్యం సేవించి వాహనాలను ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. పోలీస్ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడిపినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి దంపతులు



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి దంపతులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో దేవాలయం దగ్గర స్థలం లేనందున రోడ్డు దగ్గర ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు. దాతల సహకారంతో శ్రీరాముడు ఆలయ నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. భక్తులు, గ్రామ ప్రజలు ఆలయ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి ద్వారా జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ను పరిశీలించారు. ధరణి లో ఉన్న పెండింగ్ ఫైల్స్ ను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, ఆయన వెంట ఆర్డీఓ శ్రీను నాయక్, తహసిల్దార్ ఇబ్రహీం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య



**మక్తల్ మేజర్న్యూస్:** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ అర్బన్ రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా నిలిపే విధంగా పనిచేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసేటటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి భారతీయ జనతా పార్టీ కుటుంబంలో ప్రజలను మమేకమయ్యే విధంగా సభ్యత్వ కార్యక్రమాన్ని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కో కన్వీనర్ ప్రసన్న బలరాం రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి కల్లూరు నాగప్ప, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దేవారింటి నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి అర్బన్ రూరల్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, చిట్యాల లక్ష్మణ్, హనుమంతు నరేందర్, లింగం, నరసింహ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఆలా ప్రత్యేక పూజలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం, ధ్వజస్తంభం, నాభిషిలా, నవగ్రహ విగ్రహ ప్రతిష్ట పూజ జరిగిన సందర్భంగా ఆంజనేయ స్వామివారిని ఈ రోజు దర్శించుకుని ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అనంతరం బొడ్రాయి బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట దేవరకాద్ర బిఆర్ఎస్ మండల నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్, ఎంపీడీవో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆకస్మిక తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఓటరు జాబితా తయారీ ప్రక్రియను ఆమె పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రికి వస్తున్న రోగుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న పనుల గురించి తెలుసుకుని పనులు వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట రాజాపూర్ మండల తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఎంపీడీవో మచ్చేందర్, వైద్యాధికారి మధుసూదన్ రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న

## నిర్మాణ పనులు దసరా పండుగలోగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**వంగూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ శాఖల నిర్మాణ అభివృద్ధి పనులను త్వరితగతిన దసరా పండుగ లోగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి వివిధ శాఖల అభివృద్ధి, నిర్మాణ పనులు ప్రస్తుతం గ్రామంలో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ పాఠశాల, గ్రంథాలయం, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామపంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, పశువైద్యశాల నిర్మాణం పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో కాంట్రాక్టర్లతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ, అండర్ డ్రైయినేజీ నిర్మాణం, శ్రీశైలం హైవే రోడ్డు నుంచి గ్రామం వరకు 4 లైన్స్ రోడ్డు, విద్యుద్ధీకరణ లాంటి అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వంగూరు మండల కేంద్రంలో సమీకృత భవన నిర్మాణం, వంగూరు నుంచి జూపల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు, సర్వారెడ్డిపల్లి నుంచి వంగూరు మీదుగా కొండారెడ్డిపల్లి డబల్ రోడ్డు విస్తీర్ణ పనులకు సంబంధించిన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి అయ్యేలా పనులు ప్రారంభించాలని, కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులన్నీ అక్టోబర్ దసరా పండుగలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి దసరా రోజు వస్తుండటంతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని అందుకు అనుగుణంగా గ్రామంలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీ పూర్తిచేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న గుడ్లు బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే గుడ్లు చిన్న పరిమాణంలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడికి వస్తున్న విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్, పి ఆర్ డి ఈ చంద్రకళ ఏ ఈ మణిపాల్ మాజీ జెడ్పిటిసి కెవియన్ రెడ్డి వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద అధ్యాపకులకు 7వ పీఆర్సీ ని అమలు పరచాలి : ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో పీజీ కాలేజీ లో ఒప్పంద అధ్యాపకులు పి ఆర్సీ సాధనకు సమావేశంను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో సంఘం నాయకులు మాట్లాడుతూ 7వ పీఆర్సీ అమలు కోసం ఉన్నత విద్యామండలి వివరాల సేకరణ కోసం యూనివర్సిటీ లకు లేఖ రాయడం హర్షించదగ్గ పరిణామమని,తక్షణమే పే స్కేల్స్ అమలు చేసి, క్రమభద్దికరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు డాక్టర్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 11 యూనివర్సిటీలలో పనిచేస్తున్న 1445 మందిని ఎలాంటి షరతులు లేకుండా క్రమబద్ధీకరించాలని, క్రమబద్ధీకరణ ఆలస్యమైనచో జాబ్ సెక్యూరిటీతో కూడిన పే స్కేల్ ని అమలుపరచాలని, అన్నీ యూనివర్సిటిలో ఉన్న సంఘాలు ఒకే తాటి పైకి రావాలని, అన్నీ యూనివర్సిటి రిజిస్ట్రార్లు తక్షణమే ఉన్నత విద్యా మండలికి సరైన డేటా పంపాలని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ రవికుమార్, సుదర్శన్ రెడ్డి, డా జిమ్మీ కార్టన్,మధు,డా చంద్రశేఖర్, రాంమోహన్, చెన్నయ్య, డా సిద్ధారమ గౌడ్,మాధురి,డా బృందాదేవి,అయేషా హష్మీ పాల్గొన్నారు.

## తెలంగాణలో బుల్డోజర్ రాజకీయాలు

### - పాలమూరులో పేదల ఇల్లు కూల్చడం తగదు

### - సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు



**ఆత్మకూర్, మేజర్న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను మరో బుల్డోజర్ రాజ్యంగా మార్చుతున్నదని వనపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి విజయ రాములు ఆరోపించారు. శుక్రవారం మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం, చట్టం ఉల్లంఘిస్తూ పేదలకు గూడు లేకుండా చేస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. పాలమూరులో వికలాంగులు, దళితుల ఇంటిని కూల్చివేసి వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా మార్చటం అమానవీయం, అన్యాయం అని పేర్కొన్నారు. పాలమూరులో దాదాపు 75 మంది పేదల ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా కూల్చారని, 40 ఏళ్ల కిందట, 20 ఏళ్ల క్రితం ఇళ్లు కట్టుకొని నివాసం ఉన్న పేదల ఇళ్లను ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చేస్తుండటం అత్యంత దారుణమన్నారు. ఈ విషయంలో బాధితుల పక్షాన సిపిఐ ఆందోళన చేస్తుందని విజయ రాములు సందర్భంగా తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్, నవాబ్‌పేట
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్, మద్దూరు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757